



గ్రామ సచివాలయ సిబ్బంది కార్యకలాపాల క్యాలెండర్

# డిజిటల్ అసిస్టెంట్

కమీషనర్ మరియు డైరెక్టర్, గ్రామ/వార్డు వాలంటీర్లు మరియు గ్రామ/వార్డు సచివాలయాల శాఖ,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.


Reports
MIS
Spandana

# డిజిటల్ అసిస్టెంట్
## రోజువారీ కార్యకలాపాల క్యాలెండర్

### ఉదయం

- ప్రజల నుండి గ్రామసచివాలయమునకు వచ్చిన దరఖాస్తులు/ టపాలు/ ఫిర్యాదుల వివరాలను ఇన్‌వార్డు రిజిష్టరులో నమోదు చేసి పంచాయతీ కార్యదర్శి వారి సంతకం కొరకు సమర్పించుట
- పంచాయతీ కార్యదర్శి వారి కేటాయింపు మేరకు ఆయా దరఖాస్తులు/ టపాలు/ ఫిర్యాదులను ఫైలు అలాట్‌మెంట్ రిజిష్టరు ద్వారా ఫంక్షనల్ అసిస్టెంట్లకు పంపిణీ చేయుట
- మెయిల్ చెక్ చేయుట, ప్రభుత్వ ఉత్తర్వులను డౌన్ లోడ్ చేసి సిబ్బంది రోజు వారీ సమావేశంలో తెలియచేయుట
- ప్రతి రోజూ “స్పందన” కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వచ్చే అర్జీలను స్వీకరించుట
- టపాల స్వీకరణ, పంపిణీ, సాఫ్ట్‌వేర్లతో సమాచారం పొందుపరచుట మరియు రిపోర్టుల తయారీ
- పంచాయతీ కార్యదర్శి ఆదేశించిన ఇతర పనులను నిర్వహించుట
- జనన, మరణ మరియు వివాహాల నమోదు, ధృవపత్రాల జారీకై ఫైలు నడుపుట
- పై అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శి ఆదేశించిన ఇతర విధులకు హాజరగుట.
- ప్రభుత్వ ప్రత్యేక కార్యక్రమాలకు హాజరగుట.

### మధ్యాహ్నం

- గ్రామపంచాయతీ నిర్వహించే అన్ని రకాల రికార్డులు అనగా రోజువారీ ప్రాతిపదికన నవీకరించవలసిన ఆర్థిక, ఆర్థికేతర రికార్డులను, సంబంధిత సాఫ్ట్‌వేర్లను నవీకరించుట (అప్‌డేషన్)
- స్పందన కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీలను ఎప్పటికప్పడు సంబంధిత వెబ్‌సైట్‌లో నమోదు చేసి, స్థితిగతులను ట్రాక్ చేయుట
- అర్జీల సంబంధిత సమాచారాన్ని తగిన సమయంలో అందించుటకు వీలుగా మిగతా ఫంక్షనల్ అసిస్టెంట్ల సమన్వయంతో సమాచారాన్ని ఎప్పటికప్పడు సక్రమంగా నిర్వహించుట
- పై అధికారులకు సమర్పించవలసిన ఆయా రిపోర్టులను సమయానుసారంగా జనరేట్ చేసి పంచాయతీ కార్యదర్శి వారికి అందించుట.
- MIS నివేదికలను క్రమం తప్పకుండా అప్‌డేట్ చేయుట.
- రోజువారీ నివేదికలను పంచాయతీ కార్యదర్శికి సమర్పించుట.
- ప్రాథమిక కుటుంబ సమాచారం ఏదైనా ఉంటే అప్‌డేట్ చేయుట.
- సాధారణ విధులతోపాటు, అవసరమైన సందర్భాలలో ఇతర ఫంక్షనల్ అసిస్టెంట్ల యొక్క విధులను నిర్వహించుట.
- ప్రొటోకాల్ విధులు, ప్రభుత్వ ప్రత్యేక కార్యక్రమాలు మరియు ఎన్నికల విధులకు హాజరగుట.




# నెలవారీ కార్యకలాపాల క్యాలెండర్

| | మొదటి వారం | రెండవ వారం | మూడవ వారం | నాలుగవ వారం |
|---|---|---|---|---|
| సోమవారం | స్పందన అర్జీల స్వీకరణ గ్రామ సచివాలయ సిబ్బంది సమావేశం | స్పందన అర్జీల స్వీకరణ గ్రామ సచివాలయ సిబ్బంది సమావేశం | స్పందన అర్జీల స్వీకరణ గ్రామ సచివాలయ సిబ్బంది సమావేశం | స్పందన అర్జీల స్వీకరణ గ్రామ సచివాలయ సిబ్బంది సమావేశం |
| మంగళవారం | గ్రామవాలంటీర్లతో సమావేశం. స్పందన అర్జీల స్వీకరణ పోర్టల్ నందు నమోదు | గ్రామవాలంటీర్లతో సమావేశం. స్పందన అర్జీల స్వీకరణ పోర్టల్ నందు నమోదు | సిబ్బంది జీతాలు, గౌరవ వేతనం బిల్లుల తయారీ గ్రామ వాలంటీర్లతో సమావేశం | పంచాయతీ కార్యదర్శి నిర్దేశించిన ఇతర పనులు గ్రామ వాలంటీర్లతో సమావేశం |
| బుధవారం | స్పందన అర్జీల స్వీకరణ | గ్రామ సచివాలయ సిబ్బంది సామర్థ్య నిర్మాణం | పంచాయతీ కార్యదర్శి నిర్దేశించిన ఇతర పనులు | పంచాయతీ కార్యదర్శి నిర్దేశించిన ఇతర పనులు |
| గురువారం | స్పందన అర్జీల స్వీకరణ | పంచాయతీ కార్యదర్శి నిర్దేశించిన ఇతర పనులు | గ్రామసభ సమావేశం | గ్రామ పంచాయతీ సమావేశం |

# నెలవారీ కార్యకలాపాల క్యాలెండర్

| | మొదటి వారం | రెండవ వారం | మూడవ వారం | నాలుగవ వారం |
|---|---|---|---|---|
| శుక్రవారం | జనన, మరణ నివేదికలు, అకౌంట్స్ రీకన్సిలియేషన్, కాంకరెంట్ ఆడిట్ సంబంధిత నివేదికల తయారీ | పంచాయతీ కార్యదర్శి నిర్దేశించిన ఇతర పనులు | పంచాయతీ కార్యదర్శి నిర్దేశించిన ఇతర పనులు | పంచాయతీ కార్యదర్శి నిర్దేశించిన ఇతర పనులు |

| | మొదటి వారం | రెండవ వారం | మూడవ వారం | నాలుగవ వారం |
|---|---|---|---|---|
| శనివారం | సామాజిక మార్పు ప్రవర్తనా కార్యకలాపాలు-పౌష్టికాహారం | సెలవు | గ్రామపంచాయతీ సమావేశ నిర్వహణకై ఏర్పాట్లు | అన్ని రికార్డులపై సమీక్ష మరియు అన్ని సాఫ్ట్‌వేర్ల నవీకరణ |

# డిజిటల్ అసిస్టెంట్

## ఆయా కాలాలలో తప్పనిసరిగా చేయవలసిన కార్యకలాపాల క్యాలెండర్

### వర్షాకాలం

- అంటువ్యాధులకు సంబంధించిన రిపోర్టులను ఎప్పటికప్పుడు సమర్పించుట

### వేసవికాలం

- త్రాగునీటి సరఫరా సంబంధిత రిపోర్టులను ఎప్పటికప్పుడు సమర్పించుట

# డిజిటల్ అసిస్టెంట్
## వార్షిక కార్యకలాపాల క్యాలెండర్

| నెల | కార్యకలాపం |
|---|---|
| జనవరి | గ్రామసభ నిర్వహణ - గ్రామసభ నోటీసును నేషనల్ పంచాయతీ పోర్టల్ నందు ప్రచురించుట, గణతంత్ర దినోత్సవ వేడుకలు, క్రొత్త వ్యక్తిగత, జనన, మరణ మరియు హాజరు రిజిష్టర్ల ఏర్పాటు. గ్రామపంచాయతీకి అవసరమైన వస్తువులు మరియు సేవల నిమిత్తం అవసరమైన టెండరు నోటీసు తయారీ. గ్రామపంచాయతీ ఆస్తుల వేలమునకు అవసరమైన కనీసధర ప్రతిపాదనల తయారీ. వసూలైన పన్నులు, ఫీజుల వివరాలు సంబంధిత రికార్డులలో నమోదు చేయుట.<br>ప్రపంచ విద్యాదినోత్సవం (24th) |
| ఫిబ్రవరి | వసూలైన పన్నులు, ఫీజుల వివరాలు సంబంధిత రికార్డులలో నమోదు చేయుట. గ్రామపంచాయతీ ఆస్తులు వేలం వేయగా వచ్చిన మొత్తాల వివరాలను మిసిలేనియస్ డిమాండు రిజిష్టరు/ప్రియాసాఫ్ట్ నందు నమోదు చేయుట. ప్రత్యేక సమావేశం నోటీసు తయారీ. అవుట్ సోర్సింగ్ సిబ్బంది సేవల కొరకు ప్రతిపాదనల తయారీ.<br>ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం (20th) |
| మార్చి | 100% వసూలైన పన్నులు, ఫీజుల వివరాలను ఆయా రికార్డులలో పొందుపరచుట. ప్రియాసాఫ్ట్‌ను అప్‌డేట్ చేయుట. రైటాఫ్ లిస్ట్ తయారీ, మీటింగు నోటీసు తయారీ.<br>అంతర్జాతీయ మహిళా దినోత్సవం (8th) |
| ఏప్రిల్ | ప్రియాసాఫ్ట్ ద్వారా వార్షిక లెక్కలు మరియు జమా ఖర్చులు, ఇతర స్టేట్‌మెంట్లను జనరేట్ చేయడం. అరియరు డిమాండు రిజిష్టరు తయారీ, ట్రేడు లైసెన్సుల తయారీ, గ్రామసభ నోటీసు తయారీ, జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం (24th) MGNREGS పనులు, ప్రపంచ ఆరోగ్య దినోత్సవం (7th). |
| మే | పరిపాలనా నివేదిక తయారీ, ఇంటిపన్ను, కుళాయి ఫీజు డిమాండు తయారీ, గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారీకి కావలసిన సమాచార ఫార్మాట్లు తయారీ. అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం (22nd) |
| జూన్ | నేషనల్ పంచాయతీ పోర్టల్ నందు వేలం పాటల నోటీసు ప్రచురణ. ఇంటిపన్ను, కుళాయి ఫీజు వగైరాల డిమాండు నోటీసుల తయారీ/ముద్రణ. MGNREGS పనుల సమాచార నివేదిక. ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవం (7th) |

# డిజిటల్ అసిస్టెంట్

## వార్షిక కార్యకలాపాల క్యాలెండర్

| నెల | కార్యకలాపం |
|---|---|
| జూలై | నేషనల్ పంచాయతీ పోర్టల్ నందు గ్రామసభ నోటీసు ప్రచురణ మరియు వేలం పాటల నోటీసు ప్రచురణ. ప్రియాసాఫ్ట్ అప్‌డేషన్. ఆయా రంగాల వారీగా సేకరించిన సమాచారాన్ని జి.పి.డి.పి కొరకు క్రోడీకరించుట. |
| ఆగష్టు | వసూలు చేసిన పన్నులు, ఫీజుల వివరాలను ప్రియాసాఫ్ట్ నందు అప్‌డేట్ చేయుట. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణ. అంతర్జాతీయ యువదినోత్సవం (12th) |
| సెప్టెంబరు | వసూలు చేసిన పన్నులు, ఫీజుల వివరాలను ప్రియాసాఫ్ట్ నందు అప్‌డేట్ చేయుట. బడ్జెట్ తయారు చేయుట. రంగాలవారీగా తయారుచేయబడిన చిత్తు ప్రణాళికలను క్రోడీకరించుట. |
| అక్టోబరు | గాంధీజయంతి నేషనల్ పంచాయతీ పోర్టల్ నందు గ్రామసభ నోటీసు ప్రచురణ. క్రొత్తగా మదించిన పన్నుల వివరాలను, వసూళ్ళ వివరాలను ప్రియాసాఫ్ట్ నందు నమోదు చేయుట. రంగాలవారీగా తయారుచేయబడిన చిత్తు ప్రణాళికల క్రోడీకరణ. ప్రత్యేక గ్రామసభ నిర్వహణఏర్పాట్లు, అంతర్జాతీయ విపత్తు తగ్గింపు దినోత్సవం (13th) |
| నవంబరు | వసూలు చేసిన పన్నులు, ఫీజుల వివరాలు ప్రియాసాఫ్ట్ నందు నమోదు చేయుట. బడ్జెట్ కొరకు మీటింగు నోటీసును NPP నందు ప్రచురించుట. ప్రపంచ టాయిలెట్ దినోత్సవం (19th) |
| డిసెంబరు | వసూలు చేసిన పన్నులు, ఫీజుల వివరాలు ప్రియాసాఫ్ట్ నందు నమోదు చేయుట. బడ్జెట్ కొరకు మీటింగు నోటీసును NPP నందు ప్రచురించుట. ప్రపంచ టాయిలెట్ దినోత్సవం (19th). అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం (3rd) |





# జగనన్న సంక్షేమ పథకాల క్యాలెండర్




## మే - 2020



- మే-26న అర్చకులు, పాస్టర్లు, మౌజములకు 5 వేల చొప్పున సాయం
- మే-30వ తేదీన రైతు భరోసా కేంద్రాలు ప్రారంభం

## జూలై - 2020



- జూలై 1న 1060 కొత్త 104, 108 అంబులెన్స్ ప్రారంభం
- జూలై 8న 27 లక్షల ఇళ్ళ పట్టాల పంపిణి.
- జూలై 29న రైతులకు వడ్డీ లేని ఋణాలు

## జూన్ - 2020



- జూన్ 4న వై.ఎస్.ఆర్ వాహన మిత్ర.
- జూన్ 10న షాపు ఉన్న నాయి బ్రాహ్మణులు, రజకులు, టైలర్లకు రూ. 10 వేల సాయం.
- జూన్ 17 న వై.ఎస్.ఆర్ నేతన్న నేస్తం
- జూన్ 14 న వై.ఎస్. ఆర్ కాపు నేస్తం
- జూన్ 29 న చిన్న మధ్య తరహా పరిశ్రమలకు సంబంధించి రెండో విడత రూ. 450 కోట్లు విడుదుల.



## ఆగష్టు - 2020



- ఆగష్టు 3న వై.ఎస్.ఆర్ విద్యా కానుక
- ఆగష్టు 9న గిరిజనులకు ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాల పంపిణి
- ఆగష్టు 12న వై.ఎస్.ఆర్ చేయూత
- ఆగష్టు 26న వై.ఎస్.ఆర్ హౌసింగ్ నిర్మాణం. 15 లక్షల వై.ఎస్.ఆర్ హౌసింగ్ ఇళ్ళ నిర్మాణం





# జగనన్న సంక్షేమ పథకాల క్యాలెండర్



## సెప్టెంబర్ - 2020



- సెప్టెంబర్ 11న వై.ఎస్.ఆర్ ఆసరా.
- సెప్టెంబర్ 25న వై.ఎస్.ఆర్ విద్య దీవెన.

## అక్టోబర్ - 2020



- అక్టోబర్‌లో రెండో విడత రైతు భరోసా.
- అక్టోబర్‌లో హాకర్స్‌కు ఆర్థిక సాయం

## డిసెంబర్ - 2020



- డిసెంబర్‌లో అగ్రిగోల్డ్ బాధితలకు సాయం

# 2021

## జనవరి - 2021



- జనవరిలో అమ్మఒడి

## ఫిబ్రవరి - 2021



- ఫిబ్రవరిలో వసతి దీవెన, విద్యా దీవెన

## మార్చి - 2021



- మార్చిలో స్వయం సహాయక సంఘ సంఘాలకు వడ్డీ లేని ఋణాలు




కమీషనర్ మరియు డైరెక్టర్, గ్రామ/వార్డు వాలంటీర్లు మరియు గ్రామ/వార్డు సచివాలయాల శాఖ,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.